# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 22, మార్చి 2024 పేజీలు - 8


## గ్రీవెన్స్ కమీటి ఏర్పాటు

### – కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిబంధనల మేరకు తనిఖీలలో స్వాదినం చేసుకున్న నగదు,ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్దాయి గ్రీవెన్స్ కమీటిని ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే తెల్పారు.ఈ సందర్బంగా లోకసభ సాధారణ ఎన్నికలు-2024 దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావాళి అమలులోకి వచ్చినందున జిల్లా పోలీసులు,ఫ్లయింగ్ స్కాడ్స్ టీములు,స్టాటిస్టికల్ సర్వెలెన్స్ టీములు తనిఖిలలో స్వాదినం చేసుకున్న రూ॥50వేల పైన నగదు,ఇతర వస్తువులను పరిశీలించి దాడుదల చేసేందుకు జిల్లా స్దాయి గ్రీవెన్స్ కమీటిని ఏర్పాటు చేయడం జరిగినదని తెల్పారు.అందుకు వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కార్యలయం రెండవ ఫ్లోర్‌లోని 28వ రూమ్‌లో ఉన్న కమీటి కన్వీనర్,జనరల్ మేనేజర్,జిల్లా పరిశ్రమల కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్ కమీటి పరిశీలిస్తుందని,ఆధారాలు లేకుండ ఎక్కువ మొత్తంలో నగదు తీసుకుపోవద్దు అని ,అలా దోరికిన నగదును సీజ్ చేయడం జరుగుతుందని తెల్పారు.

మిగతా 2లో

## పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

### విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

### మూడో అంతస్తులో పరీక్ష కేంద్రాలు పెట్టడంపై కలెక్టర్ ఆగ్రహం

### సెల్‌ఫోన్‌లు అనుమతించవద్దు...

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు...




చివ్వెంల, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూలులోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. గురు వారం పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శిం చారు. అక్కడ విద్యార్థు లకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి మూడవ అంతస్తులో పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. మూడవ అంతస్తులో పరీక్ష కేంద్రాన్ని పెట్టడం వల్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు పరీక్ష రాయడానికి మూడు అంతస్తులు ఎక్కి రావడం వలన విద్యార్థులు అలసటపాలవుతార ని ఇలాంటి పొరపాట్లు మరల చేయొద్దని ఇంఛార్జీ డిఈవో శైలజను ఆదేశించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రానికి పంపాలని, సెల్‌ఫోన్‌లు ఎవరు తీసుకొని రావద్దని కలెక్టర్ సూచించారు. ఈ రోజు జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు 179 మందికి గాను 179 మంది హాజరయ్యారని, చీఫ్ సూపరిండెంట్ తబిత కలెక్టరుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఇంఛార్జి ఎంఈవో శైలజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం సమావేశం





నల్గొండ జిల్లా బ్యూరోః ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘ సమావేశం రెండు రోజుల సమావేశం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవనంలో వ్యవసాయ పరిశోధన సంచాలకులు డా॥ పి. రఘుమారెడ్డి, విస్తరణ సంచాలకులు డా॥ వి. సుధారాణి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దక్షిత తెలంగాణ మండలంలో 2023-24, 2024-25 సంవత్సరంలో చేపట్టిన, చేపట్టవలసిన వివిధ పరిశోధన, విస్తరణ ముఖ్యాంశాల గురించి ఈ సమావేశంలో పాల్గొన్న దాదాపు 400 మంది రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సమక్షంలో చర్చించడం జరిగింది. డా. వి. రఘుమారెడ్డి మాట్లాడుతూ రైతులు సాగులో పంటల వైవిధ్యత, యాంత్రీకరణతో పంటల సాగుపై దృష్టి సారించి కూలీల కొరత, రాష్ట్రానికి అవసరమైన పంటల కొరత తగ్గించే దిశగా పంటల సాగు చేపట్టాలని కోరారు. విస్తరణ సంచాలకులు డా॥ వి. సుధారాణి మాట్లాడుతూ జిల్లాలోని విశ్వవిద్యాలయ మన దక్షిణ తెలంగాణ మండలంలో 25% పైచిలుకు రైతులు నేరుగా విశ్వవిద్యాలయం నుండి విస్తరణ సేవలను పొందుతున్నారని, అలాగే పరిశోధనలో నిరూపించబడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు, క్షేత్రస్థాయిలో ప్రదర్శనలు నిర్వహించి వాటి ఫలాలను రైతులకు అందేవిధంగా రాబోయే కాలంలో విస్తరణ కార్యక్రమాలను రూపొందించాలని శాస్త్రవేత్తలను విస్తరణ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా నుండి వ్యవసాయ అధికారులు, శ్రవణ్ కుమార్, వారి సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించారు. ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్లు, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లు, ప్రభాకర్ రెడ్డి, సుల్తాన్ శ్రీనివాస్, దక్షిణ తెలంగాణ మండల శాస్త్రవేత్తలు, రైతులు, ఎన్జీవోలు పరిశోధన, విస్తరణ సలహా సంఘం సభ్యులు లావన్య రమణారెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అష్టోత్తర శత ఘటాభిషేకం, శృంగార డోలోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. ఈనెల 11వ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు గురువారం 21 వరకు జరిగాయి. చివరి రోజు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు అర్చకులు పరిసమాప్తి పలికారు. మధ్యాహ్నం అష్టోత్తర శతఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలను అర్చకులు ఘనంగా ముగించారు. ఆలయంలో 108 కలశాలను వరుసగా పేర్చి వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య, మంగళ వాయిద్యాల హోరు నడుమ కలశాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 108 కలశాల్లో ఉన్న జలంతో స్వామివారికి అర్చనాభిషేకాలు నిర్వహించి స్వామిఅమ్మవార్లను గర్భాలయంలోకి తీసుకెళ్లారు. అంతకుముందు దాదాపు 2 గంటల పాటు హోమంను శాస్త్రోత్తంగా నిర్వహించారు అర్చకులు. 11 రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు రాత్రి శృంగార డోలోత్సవంతో గురువారం నాడు ముగింపు పలికారు. నేటి నుంచి శుక్రవారం యధావిధిగా భక్తులచే జరుప బడు ఆర్జిత సేవలు ప్రారంభం అయ్యాయి. ఈ వేడుకలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి ఆలయ ఈవో ఏ.భాస్కర రావు, డిఇఓ దోర్బల భాస్కర్ శర్మ, ఏఈఓలు రఘు, శ్రవణ్ కుమార్, ఈఈ రామారావు, సురేందర్ రెడ్డి, పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది, ఎస్పీఎఫ్, హోంగార్డ్స్, భక్తులు పాల్గొన్నారు. వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 19,70,020.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



### వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆకస్మికంగా మునగాల మండల కేంద్రంను సందర్శించారు. ముఖ్యంగా మండలంలో నీటి ఎద్దడి ఎక్కడెక్కడ ఉన్నాయో తక్షణమే గుర్తించి ఎక్కడైన బోర్‌వెల్ ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే రిపేరు చేయించి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. ఏఏ గ్రామాలలో బోర్‌వెల్ రిపేర్ చేయాల్సినవి గాని ఉన్నట్లయితే వాటి వివరాలను పంపాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో నీటి ట్యాంకు , గణపవరం రోడ్ వెంట ఉన్న నీటి ట్యాంకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, వి. ఆంజనేయులు, ఎంపిఓ భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

22-03-2024 శుక్రవారం

# మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా మొగిరెడ్డి శ్రావణి నియామకం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా మొగిరెడ్డి శ్రావణిని జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్,యువమోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మధూరి చేతుల మీదగా నియామకపు పత్రంను అందుకున్నారు. ఈ సందర్బంగా శ్రావణి భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని తుర్కపల్లి మాజీ సర్పంచ్ పడాల వనిత, శ్రీనివాస్ పటేల్ అభినందించారు.

# భువనగిరి జిల్లా మహిళ యువమోర్చా నియామకం

### – బుల్లెట్ మాధూరి



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్,మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మధూరి చంద్ర అధ్వర్యంలో జిల్లా మహిళా యువ మోర్చా కమీటిని ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాటలాడుతు రాబోయో రోజులలో మహిళా శక్తిని పెంచుకుని నరేంద్రమోడీని 3వ సారి ప్రదాని చేయడమే లక్ష్యంగా అందరం కలసి పని చేయాలని కోరారు.మొగిరెడ్డి శ్రావణి జిల్లా ప్రదాన కార్యదర్శిగా,జిల్లా ఉపాధ్యక్షురాలుగా కుమ్మరిండ్ల లక్ష్మి,లక్కాకుల మాధవి,శ్రాణీ,రేఖ,మాధవి,అన్నం శోభ కార్యదర్శి,వెంపటి రమ్య సోషల్ మీడియా మమహిళా కన్వీనర్‌గా నియమింపబడినారు.

# బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా భూరెడ్డి జనమే జయరెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా మూటకొం డూరు మండల పరిదిలోని కాటపల్లి గ్రామానికి చెందిన భూరెడ్డి జనమే జయరెడ్డిని జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ నియమిస్తు ఉత్తర్వులను జారిచేసినారు. ఈ సందర్బంగా జయరెడ్డి మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు మరియు నేటి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యల ను తీర్చుడంలో పూర్తిగా విఫలం చెందినాయని తెల్పారు.కాని తాము రాష్ట్ర ప్రభు త్వంపై పోరాడుతామని తెల్పారు.కేంద్రంలోని నరేంద్రమోడీ చేస్తున్న అబివృద్ది  సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తామని తెల్పారు.రాబోయో పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్ది గెలుపుకు తన వంతుగ కృషి చేస్తామని తెల్పారు. భువనగిరి గడ్డపై కాషాయం జెండా ఎగరవేయడానికి లక్ష్యంగా పని చేస్తామని తెల్పారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్‌కు తదితరులకు ధన్యవాదంలు తెల్పారు.

# ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతంను సన్మానించిన నాగారం శంకర్



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ,పిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ప్రీతంను ,యాదాద్రిభువనగిరి జిల్లా నుండి అన్ని మండలాల,పట్టణాల ఎస్సీ విభాగం నాయకులు,కార్యకర్తలు పాల్గోన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ప్రీతం మాటలాడుతు రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ అభ్యర్దిని అత్యధిక మోజార్టితో గెలుపించుకోవాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమములో అసైన్ భూముల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్,జిల్లా కార్యదర్శి బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా మంగు నర్సింహ్మరావు



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా బిజెవైఎం అధికార ప్రతినిధిగా మంగు నర్సింహ్మరావును జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ నియమిస్తు ఉత్తర్వులను జారి చేసారు. ఈ సందర్బంగా మంగు నర్సింహ్మరావు మాటలాడుతు తాను విద్యార్దిగా 2006-2013 వరకు ఎబివిపిలో అనేక భాద్యతను నిర్వహించినట్టు తెల్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్లమెంట్ కన్వీనర్‌గా,రెండు సార్లు ఐటి సోషల్ మీడియా కన్వీనర్ భాద్యతలను నిర్వహించినట్టు తెల్పారు. అదేవిదంగా తాను పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి,రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్ది గెలుపుకు కృషి చేస్తానని తెల్పారు.

# ముస్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మాణం పెట్టడం అనైతిక చర్య

### అధికార పార్టీ ప్రజాస్వామికంగా గెలిచి అప్రజాస్వామిక చర్యలను ప్రోత్సహించడం దుర్మార్గం

### కుందూరి బాబు



తిరుమలగిరి ముస్సిపాలిటీ మేజర్ న్యూస్ః తిరుమలగిరి ముస్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మాణం పెట్టడం అనైతిక చర్య అని బీఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుకూరి బాబు అన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన కౌన్సిలర్లు పదవులకు రాజీనామ చేయకుండా కాంగ్రెస్ పార్టీలో చేరడం బాధాకరం. గెలిపించిన పార్టీకి ద్రోహం చేసి కార్యకర్తల మనోభావాలు తాకట్టు పెట్టి, అధికార పార్టీకి అమ్ముడు పోయిన ద్రోహులు వాళ్లు అని తెలిపారు. ఇక వారి రాజకీయ భవిష్యత్తు శూన్యం అన్నారు. వారు చేసే తప్పుడు ఆరోపఫలు నమ్మే స్థితిలో ఎవరు లేరు అన్నారు. అధికారి పార్టీ నేత ప్రజాస్వామికంగా గెలిచి అప్రజాస్వామిక చర్యలను ప్రోత్సహించడం దుర్మార్గం. అది దగ్గర ఉండి, ఈ విధమైన పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తం అయి బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపడం ఖాయం అన్నారు.

# బైకుల దొంగ అరెస్టు

### నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు, బైక్‌లను స్వాధీనం చేసుకొని జరిమాన

### డీసీపీ రాజేష్ చంద్ర

### పోలీసులకు అభినందనల వెల్లువ





బీబీనగర్,మేజర్,న్యూస్ః జల్సాలకు అలవాటుపడి హైదరాబాద్,తదితర ప్రాంతాలల్లో పార్కింగ్ చేసిన బైకులను చోరీ చేసి తక్కువ ధరకే అమ్ముతున్న వ్యక్తిని బీబీనగర్ పోలీసులు అరెస్టు చేశారు.ఆ వ్యక్తి నుండి 26 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ దాదాపు 12లక్షలు ఉంటుందని డీసీపీ రాజేష్ చంద్ర గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.మండలంలోని కొండమడుగు గ్రామ పరిధి మాధవరెడ్డి కాలనీకి చెందిన కుత్తడి భానుచందర్(20) అనే వ్యక్తి కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు.ప్రస్తుతం అతడు ఘట్‌కేసర్ మండలంలోని బాలాజి నగర్‌లో నివాసం ఉంటున్నాడు.భాను చందర్ ఆర్థిక ఇబ్బందుల వలన చెడు మార్గం ఎంచుకొని పార్కింగ్ చేసి ఉంచిన బైక్‌లను చోరీ చేసి నెంబర్ ప్లేట్‌ను తీసివేసి తక్కువ ధరకు అమ్మకం మొదలు పెట్టాడు..రాచకొండ సీపీ ఆదేశాల మేరకు బీబీనగర్ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కొండమడుగు మెట్టు వద్ద బుధవారం వాహనాల తనిఖీలు చేపట్టారు.వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన బైక్‌ను ఆపి పత్రాలు అడగా భాను చందర్ సరైన సమాదానం చెప్పకపోవడంతో విచారించినట్లు తెలిపారు.విచార ణలో భానుచందర్ మొత్తం 26 బైకులను దొంగలించినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు.భానుచందర్‌పై పలు పోలీసు స్టేషన్‌లో బైక్‌ల దొంగతనాల కేసులు ఉన్నాయన్నారు.మండలంలోని ప్రజలు,యువకులు పోలీసులకు సహకరించాలని కోరారు.సీసీ కెమెరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తమ వాహనం నెంబర్ ఒకటి కనిపించకుండా స్టిక్కర్ వేస్తున్నారని,దీంతో సీసీ కెమెరాల్లో దాని వివరాలు పడకుండా ఉంటుందని అలాంటి వాహనాలను గుర్తించడం పోలీసులకు కష్టంగా ఉంటుందని ఆలాంటి వాహనదారులపై  కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.దొంగతనాలను అరికట్టడంలో ప్రజలకు అవగాహన కల్పించాలని డీసీపీ సూచించారు.బైక్‌ల దొంగతనాల కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన ఎస్సై రమేష్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎసీపీ రవికిరణ్ రెడ్డి,సీఐ ప్రభాకర్ రెడ్డి,భువనగిరి ఎస్సై సంతోష్,బొమ్మలరామారం ఎస్సై శ్రీనివాస్ రెడ్డి,పోలీసు సిబ్బంది,పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ కమీటి ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలకు సంబంధంలేదని సరైన ఆధారాలను చూపితే తిరిగి ఇస్తారని తెల్పారు.అత్యవసర వైద్యం,కళాశాలలకు సంబందించిన ఫీజులు, వ్యాపారం, వివాహం, ఇతర అవసరాలకు తీసుకుపోవు వారు సరైన పత్రాలను తీసుకుపోవాలని సూచించారు.దరఖాస్తు చేసుకోవడానికి గ్రీవెన్స్ కమీటి కన్వీనర్ జె.రాజేశ్వర్ రెడ్డి సెల్ నెంబర్-9848156118౩ని సంప్రదించాలని కోరారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న పంచాయితీ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని, ఒక్కో గ్రామ పంచాయితీలో నాలుగు నెలల నుండి ఆరు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వచ్చే అరకొర వేతనం నెలల కొద్ది రాకపోవడంతో నిరుపేద కుటుంబాలు పూట గడవక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు ప్రతినెల చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను అర్హతను బట్టి కార్యదర్శులుగా, సహాయ కార్యదర్శులుగా నియమిస్తూ, భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, పిట్టల చంద్రయ్య ఉన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

## ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరమార్శించిన ఎమ్మెల్యే







తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ః తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో కొత్త అంజమ్మ మృతి చెందారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆవిడ భౌతిక ఖాయానికి గురువారం నివాళులు అర్పించి, వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మరియు ఇటీవల మరణించిన వనగండ్ల సోమయ్య పెరుమాండ్ల అనంతరావు కుటుంబాలను పరమార్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, బత్తుల శ్రీను, పాలకుర్తి రాజయ్య, రాము గౌడ్, కందుకూరి రాములు ఉన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృా ఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి.

సూర్య
22-03-2024 శుక్రవారం

# బిజెపి చండూరు మండల అధ్యక్షులుగా ముదిగొండ ఆంజనేయులు




చండూర్, మేజర్‌న్యూస్ ః భారతీయ జనతా పార్టీ చండూరు మండల అధ్యక్షునిగా చామలపల్లి గ్రామానికి ముదిగొండ ఆంజనేయులు నియమితులయ్యారు. నల్లగొండలో బిజెపి జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రంను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ చండూరు మండలంలో పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, నిరంతరం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, మీడీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని, రాబోవు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, మాజీ మండల అధ్యక్షులు కాసాల జనార్ధన్ రెడ్డి, పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోలి మధుసూధన్ రెడ్డి, యాస అమరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, జిల్లా కార్యదర్శి దర్శణం వేణు, నాయకులు బోడ ఆంజనేయులు, శ్రీధర్, నరాల ఆంజనేయులు పాల్గొన్నారు.

# నల్లబండగూడెం సాయి మందిరంలో పూజలు



కోదాడ, మేజర్ న్యూస్ : నల్లబండగూడెం సాయి బాబా మందిరంలో విశేష పూజలు నిర్వహించారు. గురువారం కావడంతో సాయి భక్తులు ఆలయానికి భారీగా హాజరయ్యారు. దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకులు సాయి శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం వారోత్సవాలు

బీబీనగర్,మేజర్,న్యూస్ః పోషణ పక్షం వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని వెంకిర్యాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు,అన్నప్రసనలు నిర్వహించారు.గర్భిణీలు రక్తహీనత రాకుండా పోషణ విలువలు,అదనపు ఆహారం విశిష్టత,తల్లిపాల అవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, అరుణ, జ్యోతిలక్ష్మి, తిరుమల, గర్భిణీలు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి చామల పరమార్శ



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటీ పరిధిలోని బజిలాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త నేవూరి మహిపాల్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా గురువారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరమార్శించారు. మహిపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులు నేవూరి నర్సిరెడ్డి, మయమ్మలను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగంధర్, బీసు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, కౌన్సిలర్ మలిపెద్ది రజిత, నాయకులు మలిపెద్ది మల్లారెడ్డి, కారుపోతుల వెంకటన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అన్‌రెడ్డి సంజీవ రెడ్డి, మొగుళ్ల వెంకట్‌రెడ్డి, మలిపెద్ది శ్రీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల రాజు, మదూరి ప్రశాంత్ రెడ్డి, పంగ వెంకన్న, చిర్రగూడూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద, అవకాశవాద రాజకీయాలను ఓడించండి

**– వనం రాజు**




భువనగిరి, మేజర్‌న్యూస్ఃరానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మతోన్మాద, అవకాశ రాజకీయాలను ఓడించండి అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు కోరారు.ఈ సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ ముఖ్యులు సమావేశం జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాటలాడుతు గత 10 సంవత్సరాల కాలంలో టీఆర్ఎస్ పార్టీ గాని,నేడు కాంగ్రేస్ ప్రభుత్వం గాని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తుందని,విద్యార్థుల నుండి చదువును దూరం చేసే కుట్రలకు పాల్పడుతుందని తెల్పారు.రాష్ట్రంలో దేశంలో రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందని తెల్పారు.విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వక,బడ్జేట్‌లో విద్యకు అధిక నిధులు కెటాయించకపోవడం,ఉపాధ్యాయ పోస్టులను భర్తి చేయకపోవడం మరి దారుణం అని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయికరణం చేస్తుందని తెల్పారు.నూతన జాతీయ విద్యా విదానం తీసుకు వచ్చి పేదలకు విద్యను దూరం చేస్తుందని తెల్పారు.దినిని అందరు ఖండించాలని కోరారు. యూనివర్సిటీలకు నిధులను కెటాయించకపోవడం పిగ్గు చెటు అని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో రాజకీయాలకు అనుగుణంగా పాలనను సాగిస్తున్నారే తప్ప,దేశం మరియు రాష్ట్రం అబివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకోవడం లేదని తెల్పారు.ఈ పార్లమెంట్ ఎన్నికలలో అవకాశ, మతోన్మాద శక్తులను ఓడించి,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్దులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివ కుమార్, లావుడియా రాజు, వేములు నాగరాజు, గంగాదేవి సాయి,పరమేశ్వర్,వేముల జ్యోతిబాసు, బుగ్గ ఉదయ్, ఉదయ్,ఎండి నేవాల్, ధీరావత్ జగన్, మధు, నరేష్, నరేందన్ పాల్గోన్నారు.

# నేడు మెగా రక్తదాన శిభిరం

మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మి మోటార్స్ హీరో షోరూం 15వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ఎం ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు శాఖ వారి సహకారంతో మెగా రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లు షోరూం నిర్వాహకులు మెట్టు మంగేష్, గణేష్, రెడ్‌క్రాస్ మండల అధ్యక్షులు ఓ సత్యనాథ్ గురువారం తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణి

**"ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ"**



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాక్ట్ ఆఫ్ కైన్డ్‌నెస్ ప్రోగ్రాంలో భాగంగా బాష్ బ్రిడ్జి స్కిల్ ఇండియా వారి సహకారంతో ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ భువనగిరి వారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని తాతానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్దులకు ఉచితంగా నోట్‌బుక్స్,డ్రాయింగ్ బుక్స్,పెన్స్, పలకలు, స్నాక్స్ పంపిణి చేసారు.ఈ సందర్భంగా పాఠశాల ఎచ్ఎం ఆర్ లోక్య నాయక్ ఉదిత సెంటర్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా రాబోవు కాలంలో కూడ విద్యార్దులకు సేవలు చేయడానికి ముందుకు రావాలని కోరారు.బాష్ బ్రిడ్జి స్కిల్ డెవలప్మెంట్ కో అర్డినేటర్ మరియు ఉదిత ఒకేషనల్ డైరెక్టర్ చేగూరి రమణ మాటలాడుతు 1వ తరగతి నుండి 5 వ తరగతి చదువుతున్న 75 మందికి అందించామని తెల్పారు.అలాగే అంగన్వాఢీ పిల్లలకు కూడ అందించామని తెల్పారు.అలాగుననే ముందు ముందు కూడ తమ స్వచ్ఛంద సంస్ద ద్వార పలు సేవా కార్యక్రమాలను చేస్తామని తెల్పారు.ఈ కార్యక్రమములో ఉదిత సంస్ద అధ్యక్షురాలు పాశం అలివేలు జనార్దన్,ఆర్‌పి ఊదరి భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గోన్నారు.

# ఉద్యోగుల బదిలీలు సహజం



నాగారం మేజర్ న్యూస్ః ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని నాగారం మండలం ఎస్ఐ పి. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం నాగారం మండలం పోలీస్ స్టేషన్లో రైటర్‌రా 5 సంవత్సరాల ఎనిమిది నెలల కాలం పనిచేసిన చామల రమేష్ బదిలీపై తిరుమలగిరికి వెళ్తున్న సందర్భంగా ఆయనను స్థానిక ఎస్సై వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది శాలువాతో, పూలమాలతో సన్మానించారు. ఎస్సై మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహిస్తూ ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలు చేసిన వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమీదారు వెంకన్న, లింగయ్య, సతీష్, నారాయణరెడ్డి, రమణ, సిబ్బంది ఉన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి.

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లపై అసంతృప్తితో

## బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన నాయకులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నేతలు మెల్లమెల్లగా ఆ పార్టీకి గుడ్‌బై చెప్తున్నారు. పది సంవత్సరాల కాలంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంతో ఇక ఆ పార్టీ రాష్ట్రంలో మనుగడ సాధించడం కష్టమని నాయకులు ఒక్కొక్కరుగా ఆయా పార్టీల్లో చే రడ జరుగుతుంది. మండలానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నేత పందుల రాములు గౌడ్, వట్టిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కొంపల్లి నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో తకొంతమంది నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భువనగిరి పార్లమెంటరీ ఎంపీ బిజెపి అభ్యర్థి బూరనర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో వారు బిజెపిలో జాయిన్ అయ్యారు. అంతేకాకుండా మండలంలో చాలామంది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడం ఇష్టం లేక అతి త్వరలో ఆయా పార్టీల్లో చేరుతారని విశ్వసనీయ వర్గాల సమాచారం. మండలంలో గౌడ సామాజికి వర్గానికి సంబంధించిన ఓట్లను ప్రభావితం చేయడంలో వీరికి ఒక మార్కు ఉందని సమాచారం. మరి అది పార్లమెంటు ఎన్నికల లో బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేలా ఉంటుందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఏది ఏమైనా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీకి మండలంలో కష్టకాలాలు ప్రారంభమైనట్లు మండల ప్రజలు అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యాస అమరేందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు పాత్వవత్ రాజేందర్ నాయక్, సిఎం యాదయ్య, గ్యార గోపాల్, రాజు గౌడ్, శ్రీనివాస రావు, వెంకటేశ్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పెట్టిన భగీరథ కనెక్షన్లను తొలగించిన అధికారులు

### పేరూరు ప్రజల దహార్తిని తీర్చిన అధికారులు





హాలియా, మేజర్ న్యూస్ : గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పేరూరు గ్రామానికి చెందిన దేవాలయ మాజీ చైర్మన్ రామలింగయ్య, ఇతర టిఆర్ఎస్ నాయకులు మిషన్ భగీరథ మెయిన్ పైప్‌లైన్‌కి, అక్రమంగా, దొంగ చాటుగా, పబ్లిక్ నల్లాలను ఏర్పా టు చేసి కేవలం టిఆర్ఎస్ వారి ఇంటి ముందు నల్లాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మిషన్ భగీరథ మెయిన్ పైపులైను కేవలం ఓవర్ హెడ్ ట్యాంకుకి మాత్రమే నీరు సప్లై చేయడం జరుగుతుంది. ఆ యొక్క మెయిన్ పైప్ లైన్‌కి ఎవరు కానీ కనెక్షను తీసుకోకూడదు. ట్యాంక్ నుండి వచ్చే సబ్ లైన్‌కి మాత్రమే కనెక్షన్ తీసుకోవాలి. దీనివలన గ్రామానికి సంబంధించిన మంచినీటి ట్యాంకులకి పబ్లిక్ టాప్‌ల వలన వాటర్ ప్రెజర్ సరిపోక ఓవర్ హెడ్ ట్యాంకులకు నీరు ఎక్కడం లేదు. గ్రామానికి వాటర్ సమస్య రావడంతో, ఆర్‌డబ్ల్యూఎస్, ఎస్ఇ, డిఇ, ఏఇ ఇతర అధికారులు గ్రామాన్ని సందర్శించి, అక్రమంగా ఏర్పాటు చేసిన, టిఆర్ఎస్ నాయకుల ఇంటి ముందర పెట్టిన పబ్లిక్ టాప్‌లని తొలగిస్తే కానీ, ఊరికి సంబంధించిన ట్యాంకులకు నీరు, ఎక్కడం జరుగుతది అని ధ్రువీకరించినారు. అధికారుల సమక్షంలోనే, పబ్లిక్ టాపులని తొలగించి పూర్తి వేయడం జరిగింది. దీనివలన వాటర్ ప్రెషర్ పెరిగి ట్యాంకులకు నీరు పైకి ఎక్కడం జరుగుతుంది అని తెలిపినారు. ఈ అక్రమంగా పెట్టిన నల్లాలు తొలగించడంతో, ట్యాంకుకు సరిపడా నీరు ఎక్కి, తమ దాహార్తిని తీరుస్తుంది అని, అధికారుల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సిపిఎంను గెలిపించడం

– చెరుపల్లి సీతారాములు



యాదాద్రిభువనగిరి సూర్యప్రతినిధిఃరైతాంగ పోరాటాలను సాగించి,ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఈ ప్రాంత ప్రజలకు సిపిఎం పార్టీ సుపరిచితం అని ,ఈ ప్రాంతాల నుండే అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాలు ఉన్నాయని సిపిఎం కేంద్ర కమీటి సభ్యులు చెరనుపల్లి సీతారాములు అన్నారు.భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో కొండమడుగు నరసింహ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంనకు ముఖ్య అతిదిగా కేంద్ర కమీటి సభ్యులు చెరుపల్లి సీతారాములు పాల్గోని మాటలాడుతు భువనగిరి గడ్డ పోరాటాలకు గడ్డ అని ,ప్రజాస్వామ్యంను కాపాడుకోడం కోసం భువనగిరి పార్లమేంట్ స్దానం నుండి ఎండి జహంగీర్‌ను భువనగిరి పార్లమేంట్ సిపిఎం అభ్యర్దిగా బరిలో నిలుపుతున్నామని తెల్పారు.గత 35 సంవత్సరాల నుండి ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి అని,రామన్నపేట మండల పరిదిలోని పునిపంపుల గ్రామానికి చెందిన పేద రైతు బిడ్డ అని తెల్పారు.అదేవిదంగా జనగామ,ఇబ్రహీంపట్నం,ఆలేరు,భువనగిరి ,మునుగోడు,నకిరేకల్,తుంగతూర్తి నియోజకవర్గాలలో సాయిధ తెలంగాణ రైతాంగ సోరాటాలు సాగించిన కేంద్రాలు ఉన్నాయని అన్నారు.ఇక్కడ నుండే అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలందించిన ఘనత కలదని తెల్పారు.ఎర్ర జెండా లేని గ్రామాలు ఇక్కడ లేవని తెల్పారు.ఈ సందర్భంగా ప్రజలు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే సిపిఎం పార్టీ త్యాగాలను గుర్తు చేసుకోవాలని,భువనగిరి పార్లమెంట్ పరిదిలో సిపిఎం పార్టీ గెలవడం చాలా అవసరం అని అన్నారు.ఇక్కడి ప్రజలు రావి నారాయణరెడ్డిని అత్యధిక మేజార్టీతో పార్లమెంట్‌కు పంపిన ఘనత కలదని తెల్పారు.అనంతరం భువనగిరి పార్లమేంట్ సిపిఎం అభ్యర్ది ఎండి జహంగీర్ మాటలాడుతు ఎన్నికల సందర్బంగా ఇక్కడ సిపిఎం పార్టీ ప్రచారంతో పాటు సబండ వర్గాల ప్రజలను కదిలించి ప్రజా సమస్యలను బయటకు తీసి పోరాటాలను చేస్తామని తెల్పారు.ప్రజల చైతన్యాన్ని అణచివేయడం కోసం డబ్బులను,కులాలను ,మతాలను వాడుకుంటున్నారని,ప్రజలకు వాటిని అలవాటు చేసిన పార్టీలు బూర్జువా పార్టీలు అని తెల్పారు.ప్రజల వద్దకు నిజాయితీగా పోయి ఓటు అడిగె హక్కు కేవలం సిపిఎం పార్టీకి మాత్రమేనని తెల్పారు.గతంలోనే పార్లమెంట్ వ్యాప్తంగా ప్రజా సమస్యలపైన పోరాటాలను చేసామని తెల్పారు.ప్రజల కోసం పోలీసుల దెబ్బలు తిన్నామని,జైలుకు పోయినామని,రాస్తారోకోలు చేసామని తెల్పారు.గతంలో యాదాద్రిభువనగిరి జిల్లాలోని సాగు నీటి సమస్యలపైన 72గంటలు దీక్షలు చేసామని తెల్పారు.కలెక్టరేట్ ముట్టడి, మహధర్నాలు, బస్వాపురం రిజర్వాయర్‌పైన, . దర్మారెడ్డి, పిలాయిపల్లి,బీమలింగం కాలు, బునాదిగాని కాలువలపై పోరాటాలను నిర్వహించామని తెల్పారు.ఇబ్రహీం పట్నంలో అనేక భూపోరాటాలను చేసామని తెల్పారు.దేవాదులకు సంబందించిన పనులు నేటికి కాలేదని ఆవేదన వ్యక్తపరిచినారు.నకిరెకల్ ప్రాంతంలో ఎమ్మార్ కాలు నేటికి పూర్తి కాలేదని అన్నారు.మూసి కాలు మొత్తం కలుషితం అయినదని తెల్పారు.ప్రజలు సిపిఎం పార్టీని ఆదరించి ప్రజా సమస్యల పరిష్కారం కోరకు ప్రజా ఉద్యమాలను బలపరిచే విధంగా సిపిఎం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కమీటి సభ్యులు కొండమడుగు నరసింహ,బటుపల్లి అనురాధ,కార్యవర్గ సభ్యులు మంగ నర్సింహులు,మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దోనూరి నర్సిరెడ్డి,దాసరి పాండు,జిల్లా కమీటి సభ్యులు దయ్యాల నరసింహ,బబ్బూరి పోశెట్టి,మాయ కృష్ణ,గడ్డం వెంకటేశ్,ప్రజా సంఘ నాయకులు వనం రాజు,బోడ భాగ్య,సందెల రాజేష్,లివుడియా రాజు,ఎండి సలీం పాల్గోన్నారు.

## కత్తెరలు పంపిణీ

### సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని పల్లివాడ గ్రామంలోఎన్ ఏసి సంస్థ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు పల్లివాడ సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్ కత్తెరలు పంపిణీ చేశారు. ఈ శిక్షణ గతమూడు నెలలుగా పల్లివాడ గ్రామంలో పూర్తి చేసుకున్న వారికి తమ సొంత డబ్బులతో సహకారంగా ఉంటుందని ప్రతి మహిళ తన సొంత కాళ్ళ మీద నిలబడి వాళ్ల యొక్క సొంత అవసరాల సహకారంగా కుట్టు మిషన్లు ఎన్ ఎసి సంస్థ వాళ్ళు అందించిన సందర్భంగా వారికి మా వంతు సహాయంగా కత్తెరలుఅందజేసిన్నాట్లు, కల్లూరి సైదమ్మ నగేష్ అన్నారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ శిక్షణ పొందిన సభ్యులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్ కు సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఏసి కుట్టు మిషన్ శిక్షణ నిర్వాహకులు నవ్య, గ్రామ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పావిరాల మచ్చగిరి, మాజీ వార్డు సభ్యులు బైకానీ నర్మద నరసింహ, జనాపాల లక్ష్మణ్,గట్టు నరసింహ, కుట్టు మిషన్ శిక్షణ పొందిన సభ్యులు నాంపల్లి ఉమారాణి, కల్లూరి మాధవి, మల్లెపాక వసంత, శ్రీలక్ష్మి, నికిత, పూజ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పెద్దమ్మ తల్లి గంగా భవాని

## లింగమంతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న దైద రవిందర్

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని జనంపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి గంగభవాని లింగమంతుల దేవతల కళ్యాణ మహోత్సవానికి,



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి మాదలింగ స్వామి, జనంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలమల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ శంగిశెట్టి సుదర్శన్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, యాదవ సంఘం అధ్యక్షులు గోగు పద్మ వెంకన్న, రేఖ నరసింహ, రేఖ సైదులు, నాగేష్, బిక్షం, మల్లేష్, సైదులు, పాండు, యాదయ్య తదిపరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవలెను

### డాక్టర్ డి.రవి ప్రసాద్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రైతులు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ డి.రవి ప్రసాద్ కోరినారు. గురువారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము లో పాల్గొని మాట్లాడినారు. ఇట్టి వ్యాధి సోకిన పశువులు అధిక జ్వరంతో బాధపడి మేతమేయక మూడు నెలల లోపు దూడలమరణం సంభవిస్తాయి. మరియు పాడి పశువులలో పాల దిగుమతి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతారు. ఇప్పటివరకు 197 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమము ఏప్రిల్ 14 వరకు కొనసాగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకురాలు టి.సుష్మ, గణేష్, కస్తూరి బాబు, రైతులు పాల్గొన్నారు.

## కోట్లాది రూపాయల స్థలంలో నిబంధనలకు


# విరుద్ధంగా అధికారుల అనుమతులు


### అధికారులు, ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకోవాలి : బీజేపీ









నిజాంపేట్ మేజర్ న్యూస్ : తుర్క చెరువు అక్రమాలపై, ఓపెన్ స్పేస్ ఉన్న స్థలాలకు 8విల్లాల పర్మిషన్లు ఇచ్చిన మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసలు వెంచర్లలో లేని ప్లాట్లకు, కన్జర్వేటివ్ జోన్లో ఉన్న వాటికి నిజాంపేట్, టౌన్ ప్లానింగ్ అధికారులు టీ ఎస్బి పాస్ ఇన్స్టెంట్ అనుమతులు ఎలా జారీ చేశారని ప్రశ్నించారు. 2022 సెప్టెంబర్లో సరైన అనుమతులు లేవంటూ కూల్చి వేసిన ప్రాంతంలోనే మళ్లీ విల్లాస్ నిర్మాణాలు ఏ విధంగా సక్రమము ఎలా అవుతాయని ప్రశ్నించారు. బిల్డర్ల ధనదాహం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పార్క్ స్థలం, ఓపెన్ ప్లేస్లో వెలసిన ప్లాట్లకు అధికారులు అనుమతులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సహకారంతో అనుమతులు జారీ చేయడం, అక్రమ నిర్మాణాలు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల స్థలానికి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఎలా జారీ చేశారన్నారు. జీ +1ఫ్లోర్ అనుమతులిస్తే జీ +2 నిర్మాణం ఎలా సాధ్యమైందన్నారు. గత మున్సిపల్ కమిషనర్ అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన, ప్రస్తుత మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారన్నారు. ఇలాంటి అక్రమాలపై భారతీయ జనతా పార్టీ, కాలనీ అసోసియేషన్ పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు శూన్యమన్నారు. స్ప్రింగ్ వ్యాలీ కాలనీ ఓపెన్ స్పేస్ కన్సర్వేటివ్ జోన్ నిషేధితల జాబితాలో ఉన్న కోట్లాది రూపాయల భూమి ఆక్రమణ అక్రమ రిజిస్ట్రేషన్, నిర్మాణాలపై పూర్తి స్థాయిల విచారణ జరిపి, అక్రమ ఎనిమిది విల్లాలను కూల్చివేసి, అధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, అనుమతులను వెంటనే రద్దు చేసి, బిల్డర్ పై క్రిమినల్ కేస్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, కిషన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ముఖేష్, కాలనీ అధ్యక్షుడు శర్మ , నరోతం రెడ్డి, రాము, మరియు కాలనీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ అనే జర్నల్ ఆవిష్కరించిన, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మెడికవర్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ వైద్య పరిజ్ఞా నాన్ని సహకారాన్ని పెంపొందించడంలో వీరి చొరవ ప్రశంశనీయమైనది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ .ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును రూపొందించడం లో అత్యాధునిక సదుపాయాలు కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ వారి అనుభవజ్ఞు లైన డాక్టర్స్ చేసే కృాఎషికి ఆయన అభినందిచారు. ఈ ప్రయత్నంలో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కృాఎష్ణ మాట్లాడుతూ,వైద్యరంగంలో మెడికవర్ హాస్పిటల్స్ చేస్తున్న పురోగతికి అభినందించి తన మద్దతు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వైద్యరంగంలో ఆవిష్కరణలు పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో ,పరిశోధకులు, కన్సల్టెంట్లు వైద్య విద్యార్థులకు తాజా పురోగతులను అందించడం ఈ యొక్క జర్నల్ ప్రధాన ఉద్దేశం.తద్వారా వైద్యం యొక్క విద్యా భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని తెలిపారు.మెడికవర్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ జర్నల్ను ప్రారంభించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో జరుగుతున్న ఆవిష్కరణలు, పరిశోధన లను ప్రోత్సహించడానికి తీసుకు రావడానికి ఈ ప్రీమియర్ ప్లాట్ఫారమ్ను ప్రారంభించడం.వైద్య రంగంలో తాజా పురోగతుల ను పరిశోధకులు, కన్సల్టెంట్లు వైద్య విద్యార్థుల నుండి అందరికీ అందుబాటులో ఉంచడం మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎం జర్నల్ డిప్యూటీ ఎడిటర్ డాక్టర్ సతీష్ కుమార్ కైలాసం, మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ మెడికల్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్ రెడ్డి ఎడిటర్ ఇన్ చీఫ్ ,సీనియర్ కార్డియాలజిస్ట్, ఎలెక్ట్రోఫిషియోలోజిస్ట్ డాక్టర్ కుమార్ నారాయణ్ మెడికవర్ వైద్యులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పుడమి తల్లి పచ్చదనం కోసం అడవి తల్లిని ఆరాధిద్దాం : వృక్షజీవి డా. మార్కండేయులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅడవులే మనకు రక్షణ, అడవులే మనకు సంపద, ప్రాణ వాయువు ఇచ్చి మన ఊపిరి నిలిపే అడవులను మనం కాపాడుకోవడమే అడవులకు మనం ఇచ్చే బహుమానం అని పర్యావరణ ప్రేమికులు, వృక్షజీవి డాక్టర్ మార్కండేయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ మార్కండేయులు గురువారం మొక్కలు నాటడంతో పాటు ఇబ్రాహింపట్నం అటవీ శాఖాధికారిని కలిసి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడడంతో పాటు వాటిని కాపాడుకోవడం ఎంతో అవసరమన్నారు. ఇప్పటికే తాను వివిధ సంస్థలని మోటివేట్ చేసి 50 లక్షలకు పైగా మొక్కలను నాటించానన్నారు. తన రెండు చేతులతో ఇప్పటి వరకు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందని ఆయన తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా ప్రకృతిలో వస్తున్న పెను మార్పులు, గ్లోబల్ వార్మింగ్పై పోరాటానికి ఒకే ఒక్క ఆయుధం, ప్రకృతి కొరకు తమ పరిసరాలను మొక్కలతో పచ్చగా తీర్చి దిద్దుదామని సూచించారు. ప్రతి ఒక్కరికి గ్రీన్ ఛాలెంజ్ని సందించడం జరిగిందని, దీన్ని సాటి మానవునిగా మన ఆరోగ్య కరమైన భవిష్యత్తుకు బాటులు వేయాలని ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు ప్రతి ఒక్కరిని కోరారు.

## 'ఉజ్వల' విశిష్ట సేవా పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఉజ్వల సాంస్కృతిక సామాజక సేవా సంస్థ అధ్యక్షురాలు యం.లక్ష్మి ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో వివిధ రంగాలకు చెందిన వారికి విశిష్టసేవా పురస్కారాలు ప్రదానం చేసారు. పద్మగోవర్ధన్రెడ్డి, పొన్నం అంజలి, సాయిపావని,సైదాబాద్ ఆనంద్, బడంగపేట్ శివాని,బోరబండ నందు -పురస్కారాలను అందుకున్నారు. తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శశిశ్రీ,దైవజ్ఞశర్మలు అతిథులుగా హాజరయ్యారు. జర్నలిస్టు నూనె సతీశ్యాదవ్ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# వినతి



లైబ్రరీ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్రెడ్డిని గ్రంథాలయ ఉద్యోగసంఘాల నేత కొక్కుల దేవేందర్ కలసి వినతిపత్రం సమర్పించారు. పద్మశాలీ నేతలు కూడా ఈ సందర్భంగా సీఎం ను కలిసిన వారిలో ఉన్నారు. **-ముసీరాబాద్,మేజర్న్యూస్**

# బద్ధం... నీ పద్ధతి మార్చుకో

- తెలంగాణ ఉద్యమకారులపైనే దాడి చేపిస్తావా
- సోషల్ మీడియాలో నా పైన బూతు పురాణాలు నీకు సమంజసమేనా
- నువ్వు ఒక తెలంగాణ ద్రోహివి
- బద్దం పరశురాము రెడ్డి పై నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్లో శేఖర్ గౌడ్ ఫిర్యాదు... కేసు నమోదు
- విలేకరుల సమావేశంలో బద్దం పరశురాం రెడ్డి పై ఆగ్రహానికి లోనైన శేఖర్ గౌడ్



మల్కాజిగిరి మేజర్ న్యూస్: బద్దం.... నీ పద్ధతి మార్చుకో... సోషల్ మీడియా సాక్షిగా తెలంగాణ ఉద్యమకారుడినైన నాపైన బూతు పురాణాలు వర్ణిస్తావా... అని మల్కాజిగిరి నియోజకవర్గం బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు మదనాల శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం సోషల్ మీడియా సాక్షిగా 137 డివిజన్ గ్రూప్ లో శేఖర్ గౌడ్ ను బూతులతో ఆడియో రికార్డ్ ద్వారా తిట్టడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుడునైన నాపైన ఒక పెద్ద మనిషి అయి ఉండి విచక్షణారహితంగా బూతు పురాణాలు వర్ణించడం ఎంతవరకు సమంజసమని బద్దం పరశురాం రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నేను రాష్ట్ర సాధన కోసం పోరాటం చేస్తున్న సమయంలో తెలంగాణ ద్రోహులతో బద్దం పరశురాం రెడ్డి రాళ్లతో కొట్టిపించానని తానే స్వయంగా ఆడియో రికార్డులు వివరించడం పట్ల నిజస్వరూపం బయటపడిందని మండిపడ్డారు. తెలంగాణ ద్రోహి పరశురాం రెడ్డి ఇలాంటి విచక్షణ రాహిత్యానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.బద్దం పరశురాం రెడ్డి పైన నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.. కేసు నమోదు. తెలంగాణ ఉద్యమకారుడు శేఖర్ గౌడ్ బద్దం పరుశురాం రెడ్డి పై నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో తమను విచక్షణారహితంగా తిట్టడం వివరిస్తూ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు బద్దం పరశురాం రెడ్డి పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శేఖర్ గౌడ్ తెలిపారు.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ ః ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృాఎతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు. రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరుపుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలసిన బండ్రు శోభారాణి



భువనగిరి మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలసి కలసినారు.

# కూలీలకు 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నందున పనులు లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు పని దినాలు అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు రాకపోవడం, ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో అక్కడక్కడ బోర్లు, బావులు ఉన్న దగ్గరే వరి పంటను సాగు చేశారని అన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులు లేకపోవడంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు ప్రతి కుటుంబానికి ఉపాధి పని కల్పించి కూలీలను ఆదుకోవాలని అన్నారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం వెంటనే సాగర్ జలాల ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. దూపహాడ్ గ్రామంలో బిపిఎం లేకపోవడంతో లింగాల గ్రామానికి వెళ్లి ఉపాధి వేతనాలను కూలీలు తీసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే దూపహాడ్ గ్రామానికి ప్రత్యేకంగా బిపిఎంను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ ఉచిత శిక్షణ దరఖాస్తులకు చివరి తేది 26.03.2024

నల్గొండ జిల్లా బ్యూరోః షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నల్గొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలకు చెందిన ఎస్సీ అభ్యర్ధులకు రెండు నెలల పాటు ఉచిత డిఎస్సీ శిక్షణ వసతితో పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అర్హులైన ఎస్సీ అభ్యర్ధులు దరఖాస్తు చేసుకోవాలని నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎల్. శ్రీనివాస్ తెలిపారు. నల్గొండ, యాదిద్రి-భువనగిరి జిల్లాలకు సంబంధించి 100 మంది అభ్యర్ధులను టి .టి.సి. లేదా బి.ఇడి. తో పాటు టెట్‌లో అర్హత సాధించిన వారికి మెరిట్ ఆధారంగా 100 మందిని ఎంపిక చేసి వారికి రెండు నెలల పాటు ఉచిత వసతితో పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ ఏప్రిల్ 3,2024 నుంచి మొదలై జూన్ 02,2024 న ముగుస్తుందని తెలిపారు. కాబట్టి అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్ధులు ఈ నెల 26వ తేది వరకు దరఖాస్తుచేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 8465035932, 9603167257, 9010895239కు సంప్రదించవచ్చు.

# శుభకార్యంలో పాల్గొన్న రామోజీ

## వధువుకు రూ.5016 పాయలు ఆర్థిక సహాయం




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పాలెం తండా గ్రామానికి చెందిన నేనావత్. అలివేలు పాండు కూతురు శిరీష వివాహ సందర్భంగా వధువుకు రూ.5016 రూపాయలు కాంగ్రెస్ యువ నాయకులు రామోజీ ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా రామోజీ మాట్లాడుతూ గ్రామంలో జరిగే ప్రతి పెళ్లికి ఆర్థిక సాయం చేస్తానని ఆయన అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో జరుగుతున్న ఎన్నో పెళ్లిళ్లకు సాయం చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మదనాపురం సిద్దాల ధశరథ గార్డెన్స్‌లో గొల్లపల్లి గ్రామానికి చెందిన కాసాని జంగయ్య జంగమ్మ కుమారుడు శ్రీకాంత్ గౌడ్ - కల్పన వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నక్కనమోని శ్రీను, ఆలంపల్లి శ్రీను తదితరులున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం. గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గొల్ల కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కురుమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డికి రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం వినతి పత్రం అందజేశారు.

# సమ్మె తప్పదు : దేవేందర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేనేజర్‌న్యూస్ : ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేయుచున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఏఎన్‌ఎంల పెండింగు జీతాల కోసం నిరవధిక సమ్మె తప్పదు. తెలంగాణ రాష్ట్రంలోని ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్/కాంట్రాక్టు సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలు, 7 నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఏఐటి యుసి ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సూపరింటెండెంట్ మంజులతకి సమ్మె నోటీసు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ - గత రెండు నెలల వేతనాలు మరియు పిఆర్సి ఏరియర్స్ ఏడు నెలల డబ్బులు చెల్లించాలని అనేక రోజుల నుంచి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు ఈ నెల 22వ తేదీ లోపు వేతనాలు ఏరియర్స్ బకాయిలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని అన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం 1000 కోట్ల నిధులను వెంటనే ఇవ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడంతోనే కార్మికులకు వేతనాలు అందించడం లేదని అన్నారు. ఎన్హెచ్ఎం స్కీంలో దాదాపు ఆల్ క్యాడర్స్ 2వ ఎఎన్‌ఎంలు, ఆర్బీఎస్కె డాక్టర్లు, ఎం.ఎల్.హెచ్.పిలు, అర్బన్ హెల్త్ సెంటర్ సి.ఓ., అకౌంటెంట్, ఎంఎన్‌ఏ, వాచ్మెన్ మరియు స్వీపర్, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సు, సపోర్టింగ్ స్టాఫ్, డిఇఓ, కాంటిజెంట్ వర్కర్స్, లాంటి దాదాపు 78 క్యాడర్లలలో సుమారు 17,514 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో గత అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని, ఈ ఉద్యోగులు నిత్యం క్రింది స్థాయి ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ అనేక ప్రాంతాల నుండి విధులకు హాజరవుతుంటారని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద, మధ్య తరగతి చెందినవారు. ప్రతినెలా 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడవని పరిస్థితి లేదు. గత 2నెలలుగా జీతాలు అందకపోవటంతో కార్మికుల పరిస్థితి దయానీయంగా ఉన్నదని, ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా మారిందని, ఇట్టి విషయమై గతంలో అనేక సందర్భాలు తమరికి, జిల్లా స్థాయి అధికారులకు వినతులు ఇవ్వటం జరిగింది. కానీ నేటి వరకు ఒక్క నెల జీతాలు మాత్రమే చెల్లించారని అన్నారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులకు పిఆర్సి విడుదలైన సందర్భంగా ఇవ్వవల్సిన 7 నెలల ఏరియర్స్ సైతం నేటికి కూడా చెల్లించలేదు. కావున ప్రతినెలా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి ఎన్హెహెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 1వ తేదీన జీతాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవటం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి అవకాశం ఉంటుంది. తక్షణం జీతాలు చెల్లించనిచో సమ్మె తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో 2వ ఏఎన్ఎం యూనియన్ జిల్లా నాయకులు రాయల గీతా రాణి, చిత్రం సరిత, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దు పొడిచి వ్యక్తి మృతి

## దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎద్దు పొడిచి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామ ప్రజలు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం పాలెం తండా గ్రామపంచాయతీలోని చౌల తండాకు చెందిన ఇస్లావత్ దెన్య (56) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవించేవాడు. ప్రతిరోజు పశువుల కొట్టం దగ్గర పడుకునేవాడు. బుధవారం రాత్రి కూడా పశువుల కొట్టం దగ్గరికి వెళ్ళాడు. రాత్రి పశువులకు గడ్డి వేస్తుండగా అది బెదిరి మెడ పైన, చాతి పైన పొడవడంతో చనిపోయాడు. ఉదయం దారిలో వెళ్తున్న రైతులు చూసి వాళ్ళ ఇంటి వారికి సమాచారం ఇచ్చారు. ఇంటి కుటుంబ సభ్యులు చూసేసరికి చనిపోయి ఉన్నాడు. పోలీసులు సమాచారం తెలుసుకొని పోస్టుమార్టం నిమిత్తము శవాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు భార్య బిచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ భీమనమోని యాదయ్య తెలిపారు. వారి స్వగ్రాములో అంత్రక్రియలు నిర్వహించారు. తేదేడు మాజీ ఎంపీటీసీ మంతునాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేనవత్ దశరథ, రామోజీ, ఇస్లావత్. నరసింహ, శంకర్, సురేందర్, బంధువులు, చౌవుల తండా ప్రజలు తదితరులు ఉన్నారు.